## 1969 లో మీ అదృష్టము

ఏదైన ఒక పుష్పం పేరును, మీ విరునామా యును వ్రాసిన ఒక పోస్టుకార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను,



బదిలీ, సంతానం, వివాహ సౌఖ్యం మొదలైన వివరములు, దుష్టగ్రహ వీక్షణలకు శాంతివిధానములతో పాటు రు. 1—25 పై. లకు పంపగలము. పోస్టేజి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.


**PT. DEV DUTT SHASTRI**
**Raj Jyotshi (A.P.)**
**P.B. No. 86, JULLUNDUR CITY**

## ఉచితము

ప్రతి ఇంటికి ఒక బహుమతి. సుప్రసిద్ధమైన కాశ్మీరు శాలువలు, పూర్తి సైజువి: మనోహరమైన డిజైన్లు, రంగులు. విడుదల అమ్మకము వెల: ఒక చీరె రు.8/-, 2 చీరెలు రు. 15/-, 3 రు. 21/—. ప్రత్యేకమైన మేలు రకమువి ఒకటి రు. 12/-, 2 రు. 22/-, 3 రు. 31/- 4 రు. 40/-, 2 లేక ఎక్కువ శాలువల ఆర్డరుకు ఒక బ్రాసియర్ ఉచితము.



**KASHMIR BEAUTY FABRICS,**
**Sonepat (WAP), Haryana.**





# "డ్రైవర్!"

జీపు బానట్ తుడుస్తున్న డ్రైవరుకి మాట వినిపించిందిగాని విననట్టే బానట్ తుడవడం సాగించాడు.

ఇంజనీరు రావుగారు రెస్టుహౌవులోంచి బయటికి వచ్చారు. అతను వచ్చిన అయిదు నిమిషాలలో ఆయన భార్య వచ్చింది.

"డ్రైవర్!" అధికారం ఆయన పిలుపులో నిండింది.

డ్రైవరు తుడవడం ఆపి రావుగారివేపు, జీపువంక నడిచి వస్తున్న అతని భార్యవేపు చూచాడు. ఆమెను ఆపాదమస్తకం చూచి, తరవాత రావుగారితో అన్నాడు:

"డ్రైవర్ అని మామూలుగా పిలవడంకన్న అప్పారావని పిలిస్తే బాగుంటుందేమో!"

రావుగారు ఈ మాట వినిపించుకోలేదు. కోర మీసాలు ఒకసారి తిప్పి, టోపీ సరిచేసుకొని డ్రైవరు సావధానుడై నిలబడ్డాడు.

రావుగారు, భార్య ముందుసీటులో కూర్చున్నారు. ఆయా ఎనిమిది నెలల చంటిపిల్లడివి తెచ్చి యజమానురాలి చేతిలో ఉంచింది. బంట్రోతు రామస్వామి, ఆయా చంద్రమ్మ వెనకసీట్లలో కూర్చున్నారు.

డ్రైవరు జీపు స్టార్టు చేశాడు. విశాఖపట్నం దాటి సింహాచలం, పెందుర్తి, కొత్తవలస రోడ్డు పట్టింది జీపు.

జ్యేష్ఠమాసపు ఎండలు. సముద్రపు గాలి చల్లదనం కొంచెంవరకు ఉన్నా, బాగా ఉడకపోస్తున్నది. రోడ్డు మంచిదేగాని, ఎడతెరిపి లేకుండా బస్సులు, లారీలు, రెండెడ్లబళ్ళు, టెంపోలు. ఎంతవేగం బయలుదేరిపోదామన్నా పది గంటలు దాటాయి.

"శృంగవరపుకోట ఎంత దూరం?" రావుగారు ప్రశ్నించారు.

తన పేరుతో ఆయన పిలవకపోవడంనుంచి డ్రైవరు అతని ముఖంలోకి చూచాడు.

"డ్రైవర్! నిన్నే అడిగేది!!"

"ఇంకా ఇరవై మైళ్ళుంది సార్!" ఆ జవాబు అతి సాధారణంగా ఉంది.

జీపు శృంగవరపుకోట రోడ్డుకు మరలింది. కొత్తగా దండకారణ్యంలోకి వేసిన రైలుదారి రోడ్డుకు కొంచెం దూరంలో ఎడమవైపు కనిపించింది. విశాఖపట్నానికి రాడిపర్తినుంచి మంచినీళ్ళు తెచ్చే పెద్ద పైపులు రోడ్డుపక్కనుంచే కుడివైపున పోతున్నాయి. రద్దీ అట్టే లేకపోవడంనుంచి జీపు వేగంగా పరిగెత్తింది.

జీపు వేగంగా పరిగెడుతూంటే రావుగారు కొంచెం పర్దుకొని, నిటారుగా కూర్చొని, "చీఫ్ ప్రత్యేకంగా నన్ను ఇక్కడికి బదిలీ చేయడంలో గల రహస్యం తెలుసా? బద్ధకం పేరుకొని పనిచేయలేని సోమరిపోతులను సరిచేయడానికి. ఒక్క నెల్లాళ్ళ చాలు, రావుగారిని గురించి అందరికీ తెలుస్తుంది" అని అన్నారు, అధికారం సంపూర్ణంగా తొణుకుతూంటే. బదిలీ ఆర్డర్లు వచ్చిన దగ్గిరనించి ఎన్నోసార్లు ఇవే మాటలు విన్న రావుగారి భార్య ఆశ్చర్యాన్ని ప్రకటించ లేదు. డ్రైవరు ముఖంలోకి చూచారు రావుగారు. డ్రైవరు అంతా శ్రద్ధగా విని, ఆలోచిస్తూ మీసాలు మలివెట్టాడు.

ఇంతలో శృంగవరపుకోట వచ్చింది.

"డాక్టరు మోహనరావుగారి హాస్పిటల్ తెలుసా?" రావుగారు డ్రైవరుని అడిగారు. అతను తెలుసునని తల ఆడించాడు.

"అక్కడికి జీప్ పోనీ!"

డాక్టర్ మోహనరావు కన్సల్టింగ్ రూములో పేషెంటును పరీక్ష చేస్తున్నాడు. జీపు ఆగిన శబ్దం విని బయటికి వచ్చి చూచాడు.

అప్పుడు రావుగారికి, కుటుంబానికి ఘనమైన స్వాగతం లభించింది. చాలాకాలం తరవాత బావమరదులు కలుసుకున్నారు. రావుగారి అత్తగారు మురిసిపోయారు, కూతురు, అల్లుడు వచ్చినందుకు. ఉన్నపాటున రావడంనుంచి ప్రయత్నాలేమీ చేయలేకపోయినందుకు డాక్టరు విసుక్కున్నాడు.

భోజనాల ఏర్పాటులు జరిగాయి. భోజనాలయేసరికి మధ్యాహ్నం రెండయింది.

"మోహన్! నీకు చాలా రోరింగ్ ప్రాక్టీసు ఉన్నట్టుందే!" అని రావుగారు తాంబూలం వేసుకుంటూ ఎదురుగా కుర్చీలో కూర్చున్న బావమరిదిని అడిగారు.

"అవును, బావా! ఈ చుట్టుపట్ల ఊళ్ళలో చాలమంది నామీదనే ఆధారపడి ఉన్నారు."

"మాతో అరకువరకు రాకూడదూ, తిరిగొద్దాం!"

"లేదు, బావా! సాయంకాలం పారుగూరి జమీందారు గారు ఫామిలీతోకూడా వస్తారు. నువ్వు వస్తావని తెలిస్తే ప్రోగ్రాము మార్చేవాడినే. ఇప్పుడు మరి వ్యవధి లేదు."

మీదను పంకా తిరుగుతున్నా, రావుగారు వేడికి బాధపడుతున్నారు.

"అరకు నిజంగా సిమ్లాలా ఉంటుంది. ఇక్కడ ఇంత వేడిగా ఉందా? అక్కడమాత్రం చల్లగా ఎండకూడా తెలియకుండా ఉంటుంది. రాత్రి చలికి కప్పుకోకతప్పదు" అన్నాడు డాక్టరు.

"అంత భేదం కనిపిస్తుందా?"

"వెళుతున్నావు కదా! నీకే తెలుస్తుంది."

"బేబీని ఈ ఎండలనుండి ఒక్కసారి చలిప్రదేశంలోకి తీసుకుపోతే మరేం చేయదా?"

డాక్టరు ఆలోచించాడు.

"ఎండలో ఈ ప్రయాణానికే పిల్లడు వాడిపోయాడు. మరింత దూరం ప్రయాణం చేయాలి. బేబీని ఇక్కడ ఉంచివేయండి. అమ్మ చూస్తుంది. మా ఆవిడకు పిల్లలను పెంచడమంటే సరదా."

రావుగారు ఆలోచించారు. ఇంతలో రావుగారి

> వెలుతురులో పెరిగినవారు చుట్టూఉన్న చీకటిని చూడలేరు. కష్టాలలో ఉన్నవారిని పైన సుఖంగా ఉన్నవారు ఖాతరు చేయరు. మానభంగమవుతుందని భయపడ్డ తరుణంలో, అసలు ప్రాణానికే ముప్పు వస్తే, ప్రాణాలు తీస్తాడనుకున్న వ్యక్తి ప్రాణదానం చేస్తే, అధికారం ఆగ్రహిస్తుంది. కరుణ కన్నీరు కారుస్తుంది.




# కారడవిలో గంధపుమాను

ఘండికోట బ్రహ్మాజీరావు

భార్య, డాక్టరు భార్య, తల్లి గదిలోకి వచ్చారు.

"అమ్మ బేబీని ఇక్కడ ఉంచివేయమంటున్నది. ఈ ఎండకు, పైనున్న చలికి జబ్బు చేస్తుందని భయపడుతున్నాను" అన్నది రావుగారి భార్య.

"మీ అన్నయ్య అదే అంటున్నాడు. చంద్రమ్మను విడిచిపెట్టు. బేబీని చూచుకుంటుంది."

"మీరు వేగం తిరిగివస్తారుగా! రెండుగంటలే ప్రయాణం. రాత్రికి డిన్నరుకి ఏర్పాటులు జరుగుతున్నాయి" అన్నాడు డాక్టరు.

"మేం వీలయితే వస్తాం. లేకపోతే. . ."

రావుగారి మాట ముగియకుండానే డాక్టరుభార్య మాట్లాడింది.

"మరేం సాకులు చెప్పకండి, అన్నగారూ! జమీందారుగారి కుటుంబాన్ని రాత్రి డిన్నరుకి పిలిచాము. మీరు రాకతప్పదు. రాత్రి ఎంతవేళ అయినా పరవాలేదు."

రావుగారు నవ్వారు. "అయితే వంటకాలలో ప్రత్యేకత ఏమిటి?"

"పులావ్ స్పెషల్‌గా చేయిస్తాను" అన్నాడు డాక్టరు.

"ఎవరు చేస్తారు?" రావుగారు ప్రశ్నించారు.

"ఎవరేనా చేస్తారు" అన్నాడు డాక్టరు.

"మోహన్! ఒక చిన్న సంగతి. పులావ్ వండడం అందరికీ చేతకాదు. ఒకసారి మంత్రిగారి సెక్రెటరీని డిన్నరుకి పిలిచను. అప్పుడుకూడా పులావ్ స్పెషల్‌గా వండించాను. సెక్రెటరీగారు పులావ్ టేస్టు చేయగానే, 'ఇంత చక్కగా పులావ్ వండినవారికి నా ధన్యవాదాలు చెప్పుకోంది తినలేను' అని అన్నారు. అప్పుడు పులావ్ వండడంలో సిద్ధహస్తుడైన రామస్వామితో ఆయన చేయి కలిపి అభినందనలు చెప్పారు. అటువంటి వాళ్ళు వండాలి పులావ్. అందరూ వండితే దానిలో గొప్పదనమేముంది?"

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

సౌమ్య ఉగాది నవలల పోటీ

# రు. 11,000 బహుమతులు

ప్రతి ఏడాదివలెనే సౌమ్య ఉగాది సందర్భంలోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నవలల పోటీ నిర్వహిస్తున్నది. కీలక ఉగాది నవలల పోటీకి 10,000 రూపాయల బహుమతులు ఇచ్చాము. రచయితలను ఇతోధికంగా ప్రోత్సహించే లక్ష్యంతో సౌమ్య ఉగాది నవలల పోటీకి 11,000 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు, రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకొని పాఠకులకు ఉత్తమమైన నవలలు అందజేయాలనే మా సంకల్పం సఫలం కావడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు. 5,500

రెండవ బహుమతి రు. 3,300

మూడవ బహుమతి రు. 2,200

**పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి :**

1. రచన 250 అరఠావు 8"×12" సైజు కాగితాలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయ రచనలేకాని అనువాదాలు పంపరాదు.
5. కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
6. బహుమతులు పొందని రచనలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని తిప్పిపంపే నిమిత్తం తగుమాత్రం తపాల బిళ్లలు అంటించిన, చిరునామా ఉన్న కవరు జతపరచి పంపవలసిఉంది. లేకపోతే వాటిని తిప్పిపంపడం జరగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2'కు పంపాలి.
9. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
10. ప్రచురణకు ఏ కలంపేరు ఉపయోగించినా, తమ అసలుపేరును విధిగా వ్రాయాలి.

ప్రథమ బహుమతి పొందిన నవల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది.

*రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ :*

**1969 జనవరి 10**


"నీకయితే రామస్వామి ఉన్నాడు. నాకెవరున్నారు?"

"నీకూ ఆ రామస్వామే ఉన్నాడు. నాతోకూడా ఇప్పుడు వచ్చాడు. అందుకోసమే అతనిని నాతోబాటు బదిలీచేయించి తీసుకొనివచ్చాను. అతను మీకు సహాయం చేస్తాడు."

"థాంక్స్, బావా! జమీందారుగారు చాలా సంతోషిస్తారు మన ప్రయత్నాలకు."

మరొక్క అరగంటలోనే జీప్ బయలుదేరింది. రావుగారు, భార్య ముందుసీటులో కూర్చున్నారు. బంట్రోతుతోబాటు వంటిపాపను తీసుకొని ఆయా వస్తుందేమోనని డ్రైవరు చూచాడు.

"వాళ్ళు రారు. మరి కాలం వ్యర్థం చేయకుండా పద" అని రావుగారు ఆజ్ఞాపించారు.

డ్రైవరు జవాబు చెప్పలేదు అతనివైపు చూడనైనా చూడలేదు.

ఎదురుగా దూరంగా ఉన్న ఎత్తయిన కొండలు దగ్గరగా వచ్చాయి. కోనసీమలో కాలం గడిపిన రావుగారికి కొండల అందమేం తెలుసు? చిక్కటి అడవుల చక్కదనమేం తెలుసు! స్వేచ్ఛగా బ్రతికే ప్రాణిసంతతి ఆ అడవులలో నేటికికూడా ఉన్నదన్న సంగతి రావుగారికి తెలుసా?

కాశీపట్నం వచ్చింది. రోడ్డుమీదనుంచి పోతూంటే దిగువ లోయలో ఉందా ఊరు. రైలుదారి దూరం దూరంగా పోయింది. ఆకాశంవేపు పెరుగుతున్న సిలిగి చెట్లు ఒకపక్క కనిపించాయి.

రావుగారు ఈ కొండలను గురించి, ఈ అడవులను గురించి అడగకుండా ఉండలేకపోయాడు.

"డ్రైవర్! ఈ చెట్లేమిటి?" అని అధికారంతో అడిగారు.

డ్రైవరు ఆలోచనలలోంచి కొంచెం తెలివి తెచ్చుకున్నాడు. తన జీపులో చాలామంది పెద్ద పెద్దవాళ్ళు ప్రయాణం చేశారు. విదేశీయులుకూడా ఉన్నారు వాళ్లలో. తనకు బాగా తెలిసిన ఈ ప్రదేశాలను గురించి చెప్పడంలో అప్పారావుకి మంచి ఆసక్తి ఉంది. వాటిని గురించి అతనికి తెలిసినట్లు మరెవరికీ తెలియదేమో! కథనంలో నేర్పుంది. వింటున్న వాళ్లను తనవైపు తిప్పుకునే ప్రజ్ఞ ఉంది. ఈ అలవాటుకి లొంగి, రావుగారు అడిగినదానికి జవాబు చెప్పడం మొదలుపెట్టాడు అప్పారావు.

"ఇవి యూకలిప్టస్ చెట్లు. వీటి ఆకులు వేడి నీళ్లలో వేసుకొని, ఆ నీళ్లతో స్నానం చేస్తే ఒళ్ళు చాలా తేలికగా ఉంటుంది. చక్కని సువాసన వస్తుంది."

తన మాటలు వింటున్న వారి ముఖాలు చూచాడు. రావుగారు గంభీరంగా ఉన్నారు. ఆయన భార్య చాలా ఆత్రతతో చూస్తూ వింటున్నది.

కొద్ది దూరంలో ఒక కాంపుయొక్క శిథిలాలు కనిపించాయి.

"ఒకప్పుడు ఇక్కడ కంట్రాక్టరు పనివాళ్ళు, రైల్వే పనివారు ఉండేవారు. పగలల్లా కొండలలో పనిచేసి రాత్రి ఇక్కడ తలదాచుకునేవారు. టనెల్సు, రైలు లైను పూర్తికాగానే ఎవరికి వారే వెళ్ళిపోయారు. ఈ చోటు మళ్ళా దయ్యాల దర్బారయింది."

రోడ్డుకి రెండుపక్కల ఏపుగా ఎదిగిన ఉన్నతమయిన చింతచెట్ల నీడలోంచి జీపు ప్రయాణం చేసింది.

ఘాట్‌రోడ్డు మొదలయింది. పై కెగబాకుతున్న రోడ్డు వంపులకు వాలుతూ జీపు మీదకు పోయింది.

"రైలులైను రాకపూర్వం ఇక్కడ ఎన్నో జంతువు లుండేవి. ఈ భాగంలో ఎలుగుబంట్లు హెచ్చు. వాటికి, పులులకు సరిపడదు. ఇప్పుడు ఎలుగుల సంచారంకూడా తగ్గిపోయింది. రాత్రిళ్ళూ పగళ్ళూ లారీలునడుస్తుంటే ఆ చప్పుళ్ళకు భయపడి, వాటి దీపాల వెలుతురికి బెదిరిపోయి అవి దూరంగా పోయాయి."

కొండమీద ఎండవేడి తగ్గిపోతున్నది. గాలిలో చల్లదనం తోచింది. శివలింగపురం, తరవాత బొర్ర వచ్చాయి. బొర్రదగ్గిర మరో శిథిలమైన రైల్వేకాలనీ కనిపించింది.

"ఇక్కడ ఒకప్పుడు వైభవం వెలిగింది. టనెల్సు దొలిచిన పనివారు, రైలులైను వేసిన పనివారు, ఇంజనీర్లు ఇక్కడ మకాం చేసి ఆఫీసు నడిపారు. ఇల్లు వాకిలి, పెళ్ళాం పిల్లలు, తిండితిప్పలు, సుఖం, నిద్ర అన్నీ మరిచిపోయి కొండలు దొలిచి లైను వేశారు. పెద్దఇంజనీరు దగ్గిరనుండి సాధారణమైన రాళ్ళు మోసే కూలీవరకు కలిసి పనిచేశారు. ఏకదీక్షతో ముందుకు సాగారు. ఆదశ వెళ్లిపోయింది. ఇప్పు డా ఇళ్ల గోడలుకూడా లేవు."

కొద్దిదూరంలోనే బొర్రస్టేషనుకి దారి ఉంది.

"ఇక్కడనుంచి పోతే బొర్ర గుహలు కనిపిస్తాయి. ఒక గుహలో శివలింగముంది. పైనుంచి నీరు వచ్చి, గడ్డకట్టి లింగాకారం ఏర్పడింది. వెలుతురు రాని ఆ గుహలో ఈ లింగం కాంతిని ప్రసరిస్తుంది. ఎవరు నమ్మరు. ఒకసారి ముగ్గురు జపాను ఇంజనీర్లు వచ్చారు. వాళ్లు నా మాటలు నమ్మలేదు. దీపాలార్పి లింగాన్ని చూపించాను. మరి వాళ్లు వాదించలేదు."

రోడ్డు ఇంకా పైకి పోతున్నది. ఒకచోట రైలులైను రోడ్డుకి మీదుగాను, మరొకచోట కిందుగాను పోతున్నది.

అగ్ని అరణ్యాలను నాశనం చేస్తుందని, అడవి జంతువులను వేటాడకూడదని బోర్డులు అక్కడక్కడ కనిపించాయి.

మీదను చాలా చల్లగా ఉంది. హైటెన్షన్ లైన్లను మోసుకుపోతున్న టవర్‌పోల్సు లోకాన్ని కబళించడం కోసం పొట్టచేతులు చాచిన పొడుగు రాక్షసుల్లాగ కనిపించాయి. నాలుగువేల అడుగుల ఎత్తులో అనంతగిరి రెస్టుహౌసు కనిపించింది.

"ఇక్కడ రెస్టుహౌసులో దిగినవాళ్లకు పులులతో వియ్యం జరపవలసివచ్చేది. పులులు రాత్రిపూట తలుపులు తట్టేవి. కొండలు రాత్రి, పగలు విరామం లేకుండా పేల్చారు. ఆ శబ్దాలకు పులులు పారి పోయాయి."

దారిపక్కను కొండవాలులో కాఫీతోటలు కనిపించాయి. మీదనుంచి చూస్తే వంకలు తిరిగి కొండలమధ్య టనెల్సులోనుండి బయటపడ్డ రైలులైను కనిపించింది. రోడ్డుకు ఒకపక్క ఆకాశంవేపు కాగిన కొండలు, రెండవ పక్క పాతాళానికి తీసుకుపోయే పల్లాలు ఉన్నాయి. అడ్డాకుల తీగలు చెట్లను చుట్టుకొన్నాయి. రోడ్డుపక్క కాయలతో పనసచెట్లు. ఒకరిద్దరు ఆదివాసులు బాణాలు, పరశువులు పట్టుకొని దారిని పోతూ కనిపించారు.

"రోడ్డుకి రెండువేపుల ఎన్నో గంధం చెట్లుండేవి. లారీలు, జీపులు, మనుష్యులు తిరగడం హెచ్చినకొద్దీ వాటి సంఖ్య తగ్గిపోయింది. ఇప్పుడు వెదికినా దొరకవు."

అనంతగిరి ఏజన్సీ అంతమయింది. కొండల మీద ఎత్తుప్రదేశంలో రోడ్డు మలుపు తిరిగేచోట హనుమంతుడి విగ్రహం, గుడి ఉన్నాయి. దిగువనున్న రైలులైనును రక్షించే దైవంలా హనుమంతుడు కనిపిస్తాడు. దానిపక్క పూజారి చిన్న పాకలో ఒక్కడు ఉంటున్నాడు.

జీపు ఆగింది. పూజారి మెట్లు దిగి కిందకు వచ్చాడు. జేబులో డబ్బులు తీసి పళ్లెంలో వేశాడు డ్రైవరు. సిందూరం నుదుటను పెట్టుకున్నాడు. ప్రసాదంగా ఇచ్చిన ఊరవేసిన ఉసిరికాయలు నోట్లో వేసుకున్నాడు. రావుగారు ఏమీ చెయ్యలేదు. భార్య ప్రసాదం తీసుకుబోతుంటే, "కొండఉసిరికాయలు. గొంతుక పట్టగలదు" అని వారించారు. పూజారి మీదకు వెళ్లిపోయాడు. ఆ మనుష్యులవంక తీవ్రంగా చూచి జీపు పోనిచ్చాడు డ్రైవరు.

ఒక మైలు దూరంలో చిన్న నీటిపట్టు కనబడింది. కొండమీదనుండి రాతి పగుళ్లలోనుండి చిన్న ధారగా నీరు ప్రవహిస్తున్నది. అడుగు ప్రదేశాలకు పోతున్నది.

"ఇది అమృతంలాంటి చల్లని నీరు. మీరు తాగుతారా?" అని రావుదంపతులను ప్రశ్నించాడు డ్రైవరు.

"ఇది ఏజన్సీ! ఈ నీరు తాగితే మరి బతకనక్కర లేదు" అన్నా రాయన. డ్రైవరు వెకిలిగా నవ్వి, కడుపులో మరేం లేనట్లు, దోసిళ్లతో చల్లని నీరు గబగబా తాగాడు. ఆ నీటిచాలులో ఎదిగిన అరటి చెట్లను, దిగువ దట్టంగా పెరిగిన లతలను చూచి మీసాలు దిద్దాడు.

సుంకరిమెట్ట దాటి పోయింది. సాయంకాలపు ఎండలో సిల్వర్ ఓక్‌చెట్ల ఆకులు గాలికి ఆడుతూ, వెండిరేకుల్లా తళతళ మెరిశాయి. కరివేపాకు వనమై కొండపక్కను వ్యాపించింది. ఘాట్ అంతమయింది.

రైలులైను కిందనుంచి రోడ్డు పోయింది. కొద్ది దూరంలో అరకులోయ కన్నులపండువుగా ప్రత్యక్షమయింది.

"అదిగో అరకులోయ. ఆంధ్రుల ఆనందసీమ. పువ్వులు, పళ్ళు, సుగంధద్రవ్యాల కీ లోయ పెట్టినది పేరు. అతి ప్రశాంతమైన ప్రదేశం."

జీపు అరకు ఊరిలోకి పోయింది. దారిలో రెండు గోళాకారాలుగా ఉన్న వసతులు కనిపించాయి. ఒకదాని దగ్గిర పంచలు, షరాయిలు, చొక్కాయి ఆరవేశారు. దానిలో మగవాళ్లు సాయంకాల ప్రార్థనచేస్తున్నారు. పక్కనే ఉన్న వసతి ఆవరణలో చీరలు, జాకెట్లు, బాడీలు, లంగాలు ఆరవేశారు. లోపల ఆడవాళ్లు పనిచేసుకుంటున్నారు.

"ఇవి ట్రైనింగుస్కూలువారివి. ఆడ, మగ వేరువేరుగా ఉన్నారు. తరవాత రెండిటిమధ్య చంటిపిల్లల లాగులుకూడా ఆరవేస్తారేమో" అని నవ్వాడు డ్రైవరు.

జీపు పోతూంటేనే కబురు తెలిసింది, రిసీవ్ చేయవలసిన మూర్తిగారు మంత్రిగారితో కలిసి కంట్రాక్టరుగారింట టీపార్టీలో ఉన్నారని. వెంటనే

(తరువాయి 38 వ పేజీలో)

## తెల్ల వెంట్రుక లుండవు


పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశరంజన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వానిని నల్లనిగా మార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందిన వారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర: రు. 10/-.

**WESTERN INDIA CO. (S.N.)**
**P.O. Katisarai (GAYA)**




అన్ని షాపులలో అమ్మబడును
డిస్ట్రిబ్యూటర్లు :—
శ్రీనివాస మెడికల్ & హాల్సేల్ మార్టు
రేపల్లె, గుంటూరు జిల్లా.
11-42-45, రాంగోపాల్ వీధి, విజయవాడ-1;
595, పఠాంగె బిల్డింగ్సు, సిద్ధింబజార్,
హైదరాబాద్; 12/62, మెయిన్‌రోడ్డు, వరంగల్.









# కారడవిలో గంధపుమాను

( 35 వ పేజి తరువాయి )

ఆహ్వానం వచ్చింది. రావుదంపతులు కంట్రాక్టరుగ రింట టీపార్టీలో చేరిపోయారు.

టీపార్టీనుండి తిన్నగా మంత్రిగారు, పరివారం వేంకటేశ్వరస్వామి కోవెల ఆవరణలో ఏర్పాటుచేసిన సంగీత సభకు విచ్చేశారు. మంత్రిగారు, కొద్ది దూరంలో మూర్తిగారు, పక్కనే రావుగారు, అందమైన రావుగారి భార్య వీరికి దగ్గరలో కూచున్నారు. సంగీతం చాలా పట్టులో ఉంది. మరో రెండు గంటలకుకాని ముగిసేటట్లు లేదు.

జీపు అక్కడే వదిలి అప్పారావు మెల్లిగా ఊరివేపు జారుకున్నాడు. చీకటిలో చల్లని గాలి వీస్తుంటే అడుగులు నీరసంగా వేసుకుంటూ చిట్టెమ్మ టీ దుకాణానికి చేరుకున్నాడు.

అదే చిట్టెమ్మ ఇల్లు,దుకాణం, హోటలు అన్నీను. బుడ్డిదీపం పెద్దదిగా వెలుగుతున్నది. చిట్టెమ్మ కూచొని పుల్లలు కాలుస్తున్నది. అప్పారావు కొంచెం వంగి లోపలికి పోయి తిన్నగా మూలమున్న టేబిలు దగ్గర కూర్చున్నాడు. కుర్రాడొకడు గ్లాసులు కడిగి తెచ్చాడు. అప్పటివరకూ మాట్లాడుతూ పావకాలంగా గ్లాసులు ఖాళీచేసిన ఇద్దరు డబ్బులు చెల్లించి వెళ్ళిపోయారు.

చిట్టెమ్మ కుర్రాడికి పుల్లలు కాల్చే పని అప్పగించి ఒయ్యారంగా అప్పారావువేపు నడిచింది.

"కూచో, చిట్టెమ్మా!"

"డంయివోరు అప్పారావా?"

"అవునే, నీ. . ."

"ఛీ! అలా అనకు."

"చిట్టెమ్మా, నీతో మాట్లాడడానికికూడా నాకు శక్తి లేదు."

"ఎన్ని గలాసులు?"

"మామూలుగా నాలుగు. దుంపకూర, రెండు గుడ్లు, రెండు పుల్లలు."

నాలుగు గ్లాసులు తాగి, అన్నీ తిని అప్పారావు అక్కడే కూర్చున్నాడు.

"చిట్టీ! చూడు. నా కింకా ఆకలి తీరలేదు."

"ఏం! మద్దేన్నం తిండి నేదా?"

"తిండి!" పళ్ళు పటపట కొరికాడు అప్పారావు. చిట్టెమ్మ భయంతో పక్కకు పోయింది.

"డ్రైవరు తిండి తిన్నాడా, చచ్చాడా అన్న సంగతి వాళ్ళకు కావాలా! వాళ్ళు పెద్దవాళ్ళు. ఆకలితో మంచినీళ్ళు తాగాను, చిట్టీ. అవి ఎంతకాల ముంటాయి కడుపులో."

చిట్టెమ్మ భోజనం పెట్టింది. తరవాత మరో రెండు గ్లాసులు తాగాడు. డబ్బులు తీసి, చిట్టెమ్మ చేస్తూ దగ్గిరిగా లొక్కున్నాడు.

"ఎవరేనా రగలరు," అంది చిట్టెమ్మ.

"అవును. నేను పోవాలి" అని నిటారుగా నిలబడి ద్వారంవేపు నడిచి, బాగా వంగి ద్వారం దాటి బయటికి వచ్చాడు. బయట చలి, శరీరంలో వేడి దెబ్బలాడు కుంటున్నాయి. నిలకడగా ముందుకు అడుగులు వేశాడు అప్పారావు.

అప్పటికింకా సభ ముగియలేదు. మంత్రిగారు కోరిన పాటలు పాడుతున్నాడు విద్వాంసుడు. అవి ముగిసిన తరవాత ప్రజలు కోరిన పాటలు. అన్నీ ముగిసేసరికి రాత్రి పది అయింది.

కంట్రాక్టరుగారికి ట్రంకుకాలు వచ్చింది. తరవాత రావుగారికి కబురు వచ్చింది. డాక్టరు, జమీందారు, పులావు అన్నీ రావుదంపతులకోసం ఎదురుచూస్తున్నవి.

ఒక్క దూకులో పోయి రావుగారు జీపులో పడ్డారు. రావుగారి భార్య పెద్దవారికి నమస్కారాలు చేసి వచ్చి కూచుంది. డ్రైవరు జీపు స్టార్టు చేయడానికి ప్రయత్నించాడుగాని అది స్టార్టు కాలేదు. బ్రేకు వదిలితే పల్లంలోకి జీపు దొర్లి స్టార్టయింది. తరవాత వేగంగా ఊరు దాటి తిరుగుముఖం పట్టింది.

అప్పారావు చాలా ధీమాగా నడుపుతున్నాడు. దారి నిర్మానుష్యంగా ఉంది. జీపు లైట్ల వెలుతురులో రోడ్డుమధ్యను ఇటు పోలేక, అటు పోలేక నిలిచి పోయింది చెవులపిల్లి.

"బలే ఛాన్సు. ఈ వెలుతురికి చెవులపిల్లికి దారి కనపడదు. దీని మాంసం ఏమి రుచి!" అని అంటూ చెవులపిల్లికి కొద్ది దూరంలో జీపు ఆపాడు అప్పారావు. జీపు ఆగడంతోనే లైట్లు ఆరిపోయాయి. చీకట్లో చెవులపిల్లి పారిపోయింది.

"అరే! బాటరీ పూర్తిగా డిస్చార్జయిందే. బండి నడిస్తేనే వెలుతురు. లేకపోతే. . ."

"రాస్కెల్! జీపు సరిగా ఉందో లేదో చూసుకో లేకపోయావా? అరుకుల ఏం చేస్తున్నావ్? మొనగాడిలా పోయిందని చెబుతున్నావ్!" అని అరిచారు రావుగారు కోప మాపుకోలేక.

అప్పుడు అప్పారావు దిక్కు లదిరేలా నవ్వాడు. గుప్పుమని సారావాసన రావుదంపతులను కమ్ముకుంది.

"హ హ్హ! హ్హ! కోపం లాభం లేదు, సార్! మీకు పంజాయిషీ చెప్పాలా? అరుకులో ఆకలితో మాడే కడుపు చూసుకున్నాను. చికాకుపడితే మీకే ముప్పు. అన్నీ అమరిస్తే అనుభవించడం మీ వంతు. ఇటువంటి పరిస్థితులు వచ్చేటప్పుడు బెదిరిపోతారా! మీరు వెలుతురులో పెరిగినవారు. చుట్టూ ఉన్న ఈ చీకటిని చూడండి. దీనికి మీరు అలవాటుపడాలి. కష్టంలో మీరు కిందికి దిగి మావంటివారితో సమానంగా పనిచేయాలి. నడిపేవాడు అప్పారావ్! జ్ఞాపకం ఉంచుకోండి. ఈ చీకటి. . . ఈ చీకటి. . . చీకటి అంటే ఎటువంటిదో నాకు తెలుసు. ఆ రాత్రిని జీవితంలో మరిచిపోలేను. అప్పుడు నేను లారీ నడిపే వాడిని. లారీనిండా పాతికమంది ఆడా, మగా. . ఘాట్ ఎక్కి, మీదకు ఆఖరి వంపు తిరుగుతుంటే చెవులపిల్లి ఇలాగే అడ్డం వచ్చింది. దానికోసం ఒక్కసారి స్టీరింగు తిప్పాను. అంతే. రోడ్డుపక్కను పిట్టగోడను కూలదోసి అగాధంలోకి లారీ కూలిపోయింది. బలంగా తలుపు తన్ని ఒక్క దూకు దూకాను. వేలకొలది అడుగుల దిగువన నామరూపాలు లేకుండా పోయినవారిలో నేను ఒక్కణ్ణయ్యేవాణ్ణి. కాని ఆ చీకట్లో నేను చచ్చిపోలేదు. అడ్డాకుల తీగల

ఊయలలో చిక్కుకున్నాను. అప్పారావొక్కడే బ్రతికి వచ్చాడు. అనంతమైన చీకటిలోంచి బయటికి వచ్చాడు. ఆ కాళరాత్రిలో నాకు తోడెవరు? ఈ చీకటే!”

జీపును మళ్లీ దొర్లించి స్టార్టు చేశాడు. వెలుతురు ముందుకు ప్రసరించింది. సంకరిమెట్ట వచ్చింది. తరవాత వంతజరిగేచోటు వచ్చింది. మరికొంచెం దూరం పోయిన తరవాత ఒక చెట్టు దగ్గిర జీపు ఆపి అప్పారావు తిరిగి నవ్వడం మొదలుపెట్టాడు.

“ఈ చెట్టును చూస్తే నాకు జ్ఞాపకమొస్తున్నది. ఈ చెట్టు ఎదటే, ఈ ఊరిపక్కనే ఎంత ధైర్యంతో వాడా పని చేశాడు. గడ్డంముండాకొడుకు. వాడు నా దోస్తు. ఆ రాత్రి పడుక్కున్నవాళ్లను మమ్మల్ని లేపి మరీ చెప్పాడు. సంతరోజు. చీకటి పడింది. కాశీపట్నం పోవాలని పెళ్లాం, మొగుడు, చిన్నపిల్లడు చూస్తున్నారు. వాళ్ల నెక్కించుకున్నాడు దోస్తు. పక్కను బంతిలా ఉండే ఆడదాని ఒళ్లు తగిలేసరికి వాడికి మతి పోయింది. ఈ చెట్టుకే మొగుడిని తాడేసి కట్టేసి, క్లీనరుని లారీలో ఉంచి, పిల్లడిని తండ్రి దగ్గిర పడేసి. . . హహ్హా! అదీ ధైర్యం. వాడు చెబుతూంటే ఎంత రంజుగా ఉంది . . . మర్నాడు వాడి కాళ్లు విరిగితే విరిగాయి. ఇలా ఎవరేనా చేస్తారా? ఈ చెట్టును చూస్తే నాకుకూడా. . .”

ఈ మాటలు విన్న రావుగారికి ఊపిరి సలుప లేదు. నోట మాట రాలేదు. జీపు మళ్లా బయలు దేరింది. మెట్ట దాటి పోయింది.

ముందు నేదో తెగిన శబ్దం వచ్చింది. మరొక్క మైలు పోయేసరికి ఆవిరి ముంచెత్తుకు వచ్చింది. జీపు ఆపి అప్పారావు చూచాడు. రేడియేటరు ఫాను బెల్టు తెగి పడిపోయింది. రేడియేటరులో నీళ్లు లేవు.

“నీరు దూరంలో లేదు. ఇలా వదపకూడదు. తాడు కావాలి... పూజారిదగ్గిర మధ్యాహ్నం చూచాను. వెళ్లి తేవాలి” అని గట్టిగా అన్నాడు.

అప్పుడు రావుగారి భార్య “అప్పారావు” అని పిలిచింది. ఆ పిలుపులో అధికారగర్వం లేదు. జాలిగా, దీనంగా, బాధగా పిలిచిన పిలుపది.

“మీ రిద్దరూ మగాళ్లు. ధైర్యవంతులు. కాని, నేను ఆడదానిని. ఇల్లు చేర్చే భారం నీమీదనే ఉంచి నమస్కారం చేస్తున్నాను.” ఆమె సోదరునితో చెప్పినట్లు, తండ్రితో చెప్పినట్లు, రక్షకునితో చెప్పుకున్నట్లు అంది.

అప్పారావు మాట లేకుండా నిల్చున్నచోటునే కొంత కాలం ఉండిపోయాడు. తరవాత కాళీ మూతలేని డబ్బా, జీపును ఎత్తే జాక్‌హేండిలు పట్టుకొని హనుమంతుడి గుడివేపు నడిచాడు.

అది చీకటి. పురివిప్పిన చీకటి. బుసకొట్టిన చీకటి. నిపుణా నిలిచిన కొండలు. దట్టంగా పెరిగిన అడవులు. అంతరిక్షంలో కాంతి లేని చుక్కలు. ఒకరి కొకరు కనరాని చీకటయితే నీమీ కనిపించదు. భయహేతువే ప్రత్యక్షానికి రాదు. జడలు దాల్చిన చీకటి కొండచరియలలో తాండవించింది. కొండ అంచులు ఆకాశానికి మెట్లు కట్టాయి. మిణుగురుల గుంపులు ఎదురుగా కనిపించాయి. వెలుతురీయని పురుగులు దయ్యాలచూపుల నిప్పులలా ఎగిరాయి.

బరువుగా కాలం దొర్లింది. ఒక్క క్షణంకూడా యుగమై కూర్చుంది. చీకటికి భయపడి రావు దంపతులు ముందునుండి వెనక సీట్లోకి పోయి పరదాలు వాల్చుకొని కూర్చున్నారు. ముందు ఎగిరే వెలుతురుపురుగులను చూడలేక ఆమె కళ్లు మూసుకుంది.

ఆరడుగుల పొడుగు మనిషి ఆమెకు కనిపించాడు. బలమైన దండలు. టోపీ సరిచేసుకుంటూ ఆమెవేపు చూస్తున్నాడు. అవి చూపులు కావు. వాడిగా మొనలు తేరిన కత్తులు. కత్తులు... కత్తులు... తన శరీరం మీది వస్త్రాలను నిలువునా చీల్చేసి అందాన్ని అప్పారావు ముందుపెడుతున్నవి. . . తాడు... తాడు. . . తాడు కోసం అప్పారావు గుడికి పోయాడు. పిట్టలాంటి రావు గారిని కట్టి, అతని ఎదటే... హరి హరీ! ... ఎంత ఘోరం!

ఒక్కసారిగా ఆమె కళ్లు తెరుచుకుంది. రావుగారు ఆమెను కౌగిలించుకుని వణికిపోతున్నారు.

చప్పుడు చేయకుండా నాలుగుకాళ్ల జంతువు ఒకటి వస్తున్నది. గబ్బుకంపు. . . అది పులి. . . ఆరడు గుల పొడవు. . . జీపు దగ్గిరగా వచ్చి నిలిచింది.

రాత్రి సంగీత సభనుండి వస్తుంటే అరకులో వాళ్లు అనుకుంటున్నారు, మెట్ట దిగువ మేకం తిరుగుతున్నదని. . . మేకమంటే ఇదా? . . .

మానంకోసం భయం పోయి ప్రాణంకోసం భయం పట్టుకుంది.

పులి జీపుచుట్టూ తిరిగింది. వెనకగా వచ్చి పరదాలు చించి తింటుందని భయపడ్డారు. దానికి ఈ సంగతి తెలియదు. ముందు కూచొని చూచి చూచి పంజాతో బానెట్‌మీద కొట్టింది. ఆ చప్పుడులో దూరంనుండి వస్తున్న అడుగుల చప్పుడు వినరాలేదు.

చెట్లనీడలలోంచి ఇది గమనించిన అప్పారావు పరుగున వచ్చాడు. రావుగారి భార్యకు వేయియేనుగుల బలం వచ్చింది. అప్పారావుకి, పులికి అట్టే దూరం లేదు. డబ్బాలోని నీళ్లు పులిమీదకు విసిరాడు. పులి వెనక్కి తిరిగి అప్పారావుమీద పడింది. చేతిలోని హేండిలుతో అప్పారావు పులి ముఖంమీద కొట్టాడు. పులి దెబ్బ తిని అరిచింది. ఆ అరుపు కొండచరియలలో ప్రతిధ్వనించింది.

రావుగారి భార్యకు వచ్చిన ధైర్యం పోయింది. అప్పారావు ధైర్యంగా పోరాడుతున్నాడు. తప్పించుకొని దెబ్బ కొడుతున్నాడు. అలిసిపోతున్నాడు. అప్పారావు పడిపోయాడు. కాని, ఎదుర్కొంటున్నాడు.

కొండకు దూరంలో మెలికలు తిరిగిన రోడ్డుపై కార్ల వెలుతురు కనిపించి చీకటిని చీల్చింది. హారన్ల శబ్దం నిశ్శబ్దాన్ని విరిచింది. విరామం లేకుండా హారన్ మోతలు వచ్చాయి. వెలుతురుకి, ఆ చప్పుడుకి తలెత్తిన పులి ముఖంమీద అప్పారావు ఆఖరి దెబ్బ కొట్టాడు.

కార్ల హారనుల మోత దగ్గిరపడుతూంది. ఆ వెలుతురుకి, శబ్దానికి పులి గాయపడిన అప్పారావుని వదిలి ఒక్కసారి దిగువనున్న అడివిలోకి దూకి పారి పోయింది.

రావుగారు ఊపిరి తీసుకున్నారు. లైట్ల వెలుతురులో అడివిలో కిందను పరుగులు తీస్తున్న పులిని చూచారు. ఆయన గొంతుక విడింది.

“పెర్ఫి పార్టీ. డియర్! మరి భయం లేదు” అని అన్నారు. ఆయనకు రామస్వామి చేసిన పులావ్ ఆరోమా వస్తున్నది.

రావుగారి భార్య లేవడానికి ప్రయత్నం చేస్తూ, లేవలేకపోతున్న అప్పారావును చూచింది.




చిత్రం—బి. వి. సత్యమూర్తి (హైదరాబాదు—28)

“రండి! అప్పారావుకి బలమైన గాయం తగిలి నట్టుంది. నెత్తురు పోకుండా కట్టు కడదాం” అని భర్తతో అంది.

“నాన్సెన్స్! పొగరుబోతు రాస్కెల్! వాడు నా కళ్ల ఎదుట చావాలి. నేనుమాత్రం వాడి దగ్గిరికి వెళ్లేది లేదు” అన్నారు ధైర్యంగా ఇంజనీరు రావుగారు.

ఆవిడ జీపు దిగి అప్పారావువేపు నడిచింది. నెత్తురుమడుగులో ఉన్నా డతను. ఎడంచేయిమీద పెద్ద గాయమైంది. నెత్తురు పోతున్నది.

అతనిపక్క రోడ్డుమీద కూచొని, చీర చింపి ప్రాణదాతకు కట్టు కట్టింది.

“అప్పారావూ! బాధగా ఉందా?”

“అమ్మాయిగారూ! నాకేం బాధ లేదు. మీ ప్రాణాలకు నా ప్రాణం సమర్పిస్తాను. తాడు కట్టే, ఫాను తిప్పి, జీపు నడిపి ఇల్లు చేరాలని అనుకున్నాను. కాని ఇలా అవుతుందని అనుకోలేదమ్మా!”

కొండపైనుండి చల్లని బరువైన గాలి వచ్చింది. దానితో కారడవిలో ముదిరిన గంధపుమానుల పరిమళం మందంగా వచ్చి వారిని ఆవరించుకుంది.